
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కరీంనగర్ fb.com/vaartha

Published from Karimnagar, Warangal, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 330 పేజీలు: 8+16 వెల: 6.50

కానిస్టేబుల్ వేధింపులతో పిహెచ్‌డి విద్యార్థిని ఆత్మహత్య 3లో

ఏడురోజులు సంతాప దినాలు ప్రకటించిన కేంద్రం 5లో

## వినూత్న సంస్కరణల సారధికి
# జాతి అశ్రుతర్పణం




శుక్రవారం న్యూఢిల్లీలో మన్మోహన్ పార్థివదేహంవద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ


మన్మోహన్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తున్న సిఎం రేవంత్, ఇన్‌చార్జి దీపాదాస్, మంత్రి దామోదర తదితరులు

### మన్మోహన్ పార్థివ దేహం వద్ద అంజలి ఘటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, సిఎంలు, సోనియా, ఖర్గే, రాహుల్ తదితర రాజకీయ ప్రముఖులు

### ఘనంగా నివాళులర్పించిన సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు

### పివి హయాంలో మన్మోహన్ ఆర్థిక మంత్రిగా, తర్వాత ప్రధానిగా ప్రపంచ గుర్తింపు పొందారంటూ ప్రముఖుల సంతాపాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్‌సింగ్ పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని నరేంద్రమోడీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారధిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బిఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పివిహయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు.
ఎన్నో కీలకపదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోడీ తెలిపారు. మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికార లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాపదినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతిక కాయాన్ని ఎఐసిసి ప్రధాన కార్యాలయా >>2


## గొప్ప మానవతావాదిని
# కోల్పోయాం
### - సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు27:** ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని ఒక సందేశంలో పేర్కొన్నారు. ఒక గొప్ప ఆర్థిక వేత్త, ఒక అధ్యాపకుడిగా, రిజర్వుబ్యాంక్ గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయ >>2

## బోసిపోయిన
# గాంధీభవన్

### మన్మోహన్ మృతితో జనవరి 3దాకా కాంగ్రెస్ కార్యక్రమాలు బంద్
### ప్రియతమ నేతకు నివాళులర్పించిన పలువురు నాయకులు

**హైదరాబాద్,డిసెంబరు 27,ప్రభాతవార్త:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చనిపోవడం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అంటూ టి.కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. గాంధీభవన్‌లోమాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు కాంగ్రెస్ సంతాప దినాలుగా పాటించనున్నట్లు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేసినట్లు ఆయన నివాళులర్పించాక ప్రకటించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కెవిఎన్ రెడ్డి, రాములునాయక్‌లతోపాటు రైతులు నివాళులర్పించారు. మాజీ పిసిసి అధ్యక్షుడు శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ చిత్రపటంకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో దేశ ఆర్థిక వ్యవస్థను నిలిపారు అని గుర్తుచేసుకున్నారు. సోనియా గాంధీకి రెండు సార్లు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినారని ఆయన ఏ మాత్రం గాంధీ కుటుంబంను నిర్లక్ష్యం చేయలేదని అన్నారు. ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్‌ను ప్రధాని చేసింది కాంగ్రెస్ అని కొనియాడారు. మన్మోహన్ సింగ్‌తో కలసి పని చేసే అవకాశం ఒబిసి కన్వీనర్‌గా ఉన్న సమయంలో నాకు వచ్చింది. ఒబిసి లకు ఐఐటి,ఐఐఎం లలో రిజర్వేషన్ కోరడం.. వెంటనే బిల్లు ప్రవేశ పెట్టారు.



మన్మోహన్ సింగ్ లేకపోవడం చాలా బాధాకరం. మన్మోహన్ సింగ్ కుటుంబానికి దేవుడు అండగా నిలుస్తారని ప్రార్థిస్తునా ఆయన అన్నారు.. కేంద్ర క్యాబినెట్ తీసుకునేందుకు నాపేరుకు కూడా మన్మోహన్ పరిశీలించారు. చివరి చూపు అవకాశం నాకు దక్కలేదు అని విహెచ్ అన్నారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశం ఒకగొప్ప ఆర్థిక పితామహుడిని, క్రమశిక్షణ కలిగిన నాయకుణ్ణి కోల్పోయింది అని ఆవేదన చెందారు. దేశ వ్యాప్తంగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు, విప్లవాత్మకమైన పథకాలు తీసుకు వచ్చిన నేత మన్మోహన్ సింగ్. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన ఆర్థిక మేధావి మన్మోహన్ సింగ్.అటు కేంద్ర ఆర్థిక మంత్రిగా తర్వాత దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలు ఈ దేశం >>2

### నేడు మన్మోహన్ అంతిమయాత్రలో పాల్గొననున్న కెటిఆర్, బిఆర్ఎస్ ఎంపీలు 3లో

## అర్జున్ రెగ్యులర్ బెయిలు పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో నిందితుడుగా వున్న టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో విచారణ వాయిదా పడింది. ఈ నెల నాలుగవ తేదీన జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ చనిపోగా ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతెలిసిందే. ఈఘటనకు సంబంధించి ఎ11గా వున్న అల్లు అర్జున్‌ను ఈ నెల 13వ తేదీన పోలీసులు అరెస్టుచేసి నాంపల్లి కోర్టులో హాజరు పరచగా కేసును విచారించిన న్యాయమూర్తి బన్నికి రెండు వారాల రిమాండు విధించారు. అనంతరం అల్లు అర్జున్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించగా హైకోర్టు ఆయనకు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో మరుసటి రోజు ఉదయం విడుదల వడంవిదితమే. కాగా ఈకేసులో రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును >>2

## ఆగని ఎస్ఎస్ఎ
# ఉద్యోగుల సమ్మె

### ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్న పాఠశాల విద్యాశాఖ
### ఉపాధ్యాయ సంఘాల అభ్యంతరం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది తమ సమ్మెను కొనసాగిస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారు ఈ నెల 10 నుంచి సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని.. ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రధాన డిమాండ్లతో సమగ్రశిక్ష ఉద్యోగులు, సిబ్బంది తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం (టీఎస్ఎస్‌యూఎస్) అధ్వర్యంలో సమ్మె చేస్తోంది. సుమారు 20 రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు, సిబ్బంది సమ్మె చేస్తున్న నేపథ్యంలో.. కెజిబివిలతోపాటు ఇతర వాటిల్లో బోధనతోపాటు ఇతర పనులకు ఆటంకం కలగకుండా ఉండటంకోసం జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ పాఠశాల విద్యశాఖ ఆర్డర్లు జారీ చేసింది. పాఠశాల విద్య శాఖ జారీ చేస్తున్న ఆర్డర్లపై ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు, సిబ్బంది సమ్మెను పరిష్కరింపచేయడానికి చర్యలు తీసుకోకుండా.. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంపై మండిపడుతున్నాయి. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని.. వారి సమ్మెను బలహీనం చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఉపాధ్యాయ సంఘాల నేతలు మండిపడుతున్నారు.
రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 19వేల మంది ఉద్యోగులు, సిబ్బంది సమ్మెలో కొనసాగుతున్నారు. సమ్మె కారణంగా విద్యాశాఖ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలు (కెజిబివి), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్(యూఆర్ఎస్), భవిత సెంటర్లలో బోధనతోపాటు, బోధనేతర పనులు ఆగిపోయాయి. సమ్మెలో జిల్లా విద్యాశాఖ కార్యాలయాలసిబ్బంది, మండ విద్యాశాఖ కార్యాల యాల సిబ్బంది, క్లస్టర్ పాఠశాలల సిబ్బంది, ఉన్నత పాఠశాలలోని ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్ సిబ్బంది పాల్గొంటున్నారు. గత ఏడాది సెప్టెంబర్ 13న హన్మకొండలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినహామీమేరకు విద్యాశాఖలోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యు >>2



## కొత్త యేడాదిలో రైతులకు
# కొత్త వెలుగు

- సంక్రాంతి నుండి రైతు భరోసా
- భూమి లేని పేదలకు రూ.12 వేలు
- వ్యవసాయ యాంత్రీకరణ పునరుద్ధరణ
- 30న కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం!

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** రైతుల ప్రయోజనాలే ప్రాధాన్యతగా రాష్ట్ర సర్కార్ ముందుకు వెళుతోంది. ఇందులో భాగంగా కొత్త సంవత్సరంలో రైతుల కోసం, రైతు కూలీల కోసం కొత్త పథకాలను అందుబాటులోకి తీసుకురానుంది. ఈనెల 30వ తేదీన జరగనున్న తెలంగాణ కేబినెట్ సమావేశంలో రైతులకు సంబంధించి వివిధ పథకాలపై కీలక నిర్ణయం తీసుకోనుంది. సంక్రాంతి నుంచి రైతు భరోసాకింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అందించే పథకంతో పాటు, భూమిలేని పేదలకు రూ.12వేలు, వ్యవసాయ యాంత్రీకరణ పథకం పునరుద్ధరణ తదితర కీలక అంశాలపై కేబినెట్ భేటీలో చర్చించనున్నారు.
రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని అర్హులైన రైతులకు మాత్రమే అందించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాస్తవ సాగు భూములు, బీడు, బంజరు, ప్రభుత్వ భూములను లెక్కలు తేల్చేపని దాదాపు ఒక కొలిక్కి రావడంతో మార్గదర్శకాలు సిద్ధమయ్యాయి. గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో రియల్ ఎస్టేట్ వెంచర్లు, కొండలు, బంజరు భూములు, రోడ్లు, జాతీయ రహదారులు, చెరువులకు కూడా ప్రయోజనం కల్పించిందని నిర్ధారణకు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు వాటన్నింటిని పక్కన పెట్టింది. కౌలు రైతులకు లేదా, సంబంధిత భూమి యజమాని ఎవరికో ఒక్కరికే రైతు బంధును వర్తింప చేయనుంది. ఎవరికి ఇవ్వాలనేది వారిద్దరూ ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది.
అంతే కాకుండా ఆదాయపు పన్ను చెల్లించే వారికి రైతు బంధును నిలిపివేయనుంది. రైతు భరోసాపై వేసిన కేబినెట్ సబ్ కమిటీ అన్ని వర్గాల నుంచి సలహాలు సూచనలను తీసుకొని రైతు భరోసా 7 నుంచి 10 ఎకరాలలోపు లిమిట్ పెట్టాలని సూచించినట్లు తెలుస్తోంది. అలాగే ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారికి, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకు సైతం రైతు భరోసా ఇవ్వకూడదని కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. కాగా ఈ రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకు సీజన్‌కు ఒక సారి ఎకరాకు 7,500 రూపాయలు ఇవ్వనుంది. మరోపక్క రాష్ట్రంలో రైతు కూలీల వివరాలను ప్రభుత్వం సేకరిస్తోంది. అందుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటోంది. జాబ్ కార్డు ఉన్న వారిలో వ్యవసాయం భూమి లేని కూలీలు ఎంత మంది ఉన్నారనే వివరాలను తీస్తోంది. వారందరికీ ఒక్కో ఫ్యామిలీకి రూ.6 వేల ఆర్థిక సాయం చేయనుంది. ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రతి ఏటా వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించింది. పథకం ప్రారంభం సందర్భంగా ఇప్పుడు సగం డబ్బులు, తర్వాత మిగతా సగం ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఉపాధి హామీ పథకం కింద పనులు చేసే కూలీలు అందరికీ ఇప్పటికే పోస్టు ఆఫీసుల్లో ఖాతాలు ఉన్నాయి. ప్రభుత్వం అందించే సాయం కూడా నేరుగా వారి అకౌంట్‌లో జమ >>2

## పెట్రోలు, డీజిల్ ధరల తగ్గింపు!
### జిఎస్టీ పరిధిలోకి తెచ్చేందుకు సన్నాహాలు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** దేశంలో త్వరలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉంది. పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ (వస్తుసేవల పన్ను) పరిధిలోకి తీసుకొచ్చేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఫలితంగా పెట్రోలు, డీజిల్ ధరలు 20 రూపాయలు తగ్గే అవకాశం ఉంది. దీనికి సంబంధించి ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారమన్ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పెట్రోల్, డీజిల్‌ను వస్తుసేవల పన్ను పరిధిలోకి తీసుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్ల ప్రకటించారు. ఈ నేపథ్యంలో అందుకు అనుగుణంగా కేంద్రం కసరత్తు చేస్తోంది. మరోపక్క కేంద్రం తీసుకొన్తున్న ఈ నిర్ణయంతో పెట్రోల్, డీజిల్ ధరలను నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గే అవకాశం ఉందని అంచనా. జీఎస్టీ పన్ను గరిష్ట రేటు 28 శాతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం 28 శాతం పన్ను విధించినా సామాన్యులకు ఊరట లభించనుంది. ఇక రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పెట్రోల్, డీజిల్‌పై పన్నులు విధిస్తున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలకు భారీగా ఆదాయం వస్తోంది. >>2

## ఏడున్నర రెట్లు పెరిగిన
# బ్యాంకింగ్ మోసాలు

### రూ. 21 వేల కోట్లు పైగా కొల్లగొట్టిన ఘనులు
### కృత్రిమ మేధ కోసం 8 మంది సభ్యులతో ఆర్‌బిఐ కమిటీ

**హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త:** బ్యాంకింగ్ మోసాలు 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ మోసాలు గత ఏడాదితో పోల్చితే ఏడున్నర రెట్లు పెరిగాయి. ఆర్థిక నేరగాళ్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలలలోనే రూ. 21,367 కోట్లు కొల్లగొట్టారు. సెప్టెంబర్-24తో ముగిసిన తొలి ఆరునెలలలో 18462 కేసులు నమోదైనాయి. గతయేడాది తొలిఆరునెలలో 14480 కేసులు నమోదుకాగా వాటి విలువ రూ.2623 కోట్లుగానే ఉంది. ఈ యేడాది మోసాల సంఖ్య పెరగడంతో



పాటు వాటి విలువ కూడా ఏడున్నర రెట్లు అత్యధికంగా పెరిగింది. ఆర్‌బిఐ విడుదల చేసిన ట్రెండ్ అండ్ ప్రొగ్రెస్ ఆఫ్ బ్యాంకింగ్ ఇన్ ఇండియా 2023-24 నివేదిక లోని గణాంకాలు తేదీలవారిగా మోసాలను వివరించాయి. ఇంటర్‌నెట్ కార్డు మోసాలే ఆర్థిక వ్యవస్థకుసవాళ్లు విసురుతున్నాయి.
బ్యాంకింగ్ వ్యవస్థ తన ప్రతిష్ఠను, వినియోగదారుల విశ్వాన్ని కాపాడుకోవడం పెద్ద సవాళ్లను ఎదొర్కొంటున్నది. బ్యాంకింగ్ కార్యకలాపాలు, వ్యాపార ఇబ్బందులతో పాటు మోసాలు >>2

## కెటిఆర్ క్వాష్ పిటిషన్‌పై
# విచారణ వాయిదా

### 31 దాకా అరెస్టు వద్దని హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుపై ఎసిబి నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత కెటిఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం జరిగిన విచారణ వాయిదా పడింది. ఇదే సమయంలో కెటిఆర్‌ను ఈ నెల 31వ తేదీ వరకు అరెస్టు చేయరాదని హైకోర్టు సర్కారును ఆదేశించింది. ఫార్ములా ఈ కార్ రేసులో అక్రమాలు జరిగాయని 55 కోట్ల రూపాయలు అక్రమంగా చేతులు మారాయని, ఇందులో నాటి మంత్రి కెటిఆర్ హస్తం వుందని ఆరోపిస్తూ ఎసిబి ఈ నెల 18వ తేదీన కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ కేసులో మొదటి ముద్దాయిగా కెటిఆర్, రెండవ ముద్దాయిగా సీనియర్ ఐఎఎస్ అధికారి అర్విింద్ కుమార్, మూడవ



ముద్దాయిగా హెచ్ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్ఎన్ రెడ్డిలను ఎసిబి చేర్చింది. కాగా ఎసిబి కేసుపై కెటిఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా దీనిపై ఈ నెల 18వ తేదీన విచారించిన ధర్మాసనం డిసెంబర్ 30వ తేదీ వరకు కెటిఆర్‌ను అరెస్టు చేచవద్దని ఆదేశించింది. ఇదేసమయంలో ఎసిబి విచారణకు అనుమతిం >>2

